# జిల్లా పరిపాలనకు కొత్త ఊపిరి

**జాయింట్ కలెక్టర్‌గా కొల్ల బత్తుల కార్తీక్ బాధ్యతలు స్వీకరణ**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11-నంద్యాల జిల్లా పరిపాలనకు నూతన శక్తిని నూరిపోసేలా శనివారం నాడు కలెక్టరేట్ పరిసరాలు కొత్త ఉత్సాహంతో కళకళలాడాయి. యువ, చురుకైన అధికారిగా పేరుగాంచిన కొల్ల బత్తుల కార్తీక్ నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో అధికారుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించిన ఆయనకు సహచర అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, జిల్లా పరిపాలనలో సమర్థత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తాను. ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తాము," అని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల సమర్థ అమలుకు అధికారులు సమిష్టిగా పని చేయాలని సూచించిన ఆయన, ప్రజలతో అనుసంధానమై ప్రజాసేవను పుణ్యకార్యంగా కొనసాగిస్తానని తెలిపారు.


# బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యం: కులగణన తప్పనిసరి : సిపిఐ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11-దేశంలో బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా అన్ని బీసీ సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలని, జనగణనతో పాటు కులగణన తప్పనిసరిగా జరగాలని సిపిఐ?బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నంద్యాల సిపిఐ కార్యాలయంలో వడ్డె మంజుల సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ ? బిజెపి ప్రభుత్వం బీసీ కులాలను విభజించి పాలిస్తోందని, రాష్ట్ర కూటమి ప్రభుత్వం బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీసీ సమాఖ్య నాయకుడు మంజుల సుబ్బరాయుడు బీసీల ఐక్యతే బలమని పేర్కొన్నారు. వడ్డెర సంఘం నాయకుడు వడ్డే గోపాల్ కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ శక్తులు దేశాన్ని కులాల ఆధారంగా విభజిస్తున్నాయన్నారు. సిపిఐ సీనియర్ నాయకుడు సంజీవులు మాట్లాడుతూ ? "ఓట్లు బీసీలవి? సీట్లు ఓసీలవా?" అని ప్రశ్నించారు. రజక, భవసార, వాల్మీకి, కురువ సంఘాల నాయకులు కులగణన, రిజర్వేషన్ల పెంపు, రక్షణ చట్టం అమలు వంటి డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో బాబా ఫక్రుద్దీన్, సోమన్న, లక్ష్మీదేవి, సుశీలమ్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వేదపండితుల ఆశీస్సులతో కొత్త జేసీ కార్తీక్ విధుల్లో ప్రవేశం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11-నంద్యాల జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన కార్తీక్ కు మహానంది దేవస్థాన వేదపండితులు శనివారం ఘనంగా వేదాశీర్వచనం అందించారు. జేసీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సజీవంగా సాగింది. వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర అవధాని, హనుమంతరాయ శర్మ లు శ్రీ మహానందీశ్వర స్వామివారి నామస్మరణతో మంత్రోచ్చారణలు, వేదపారాయణం నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు, పుష్పాలు, శాలువాలను కొత్త జేసీకి అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ ? "మహానందీశ్వరుని అనుగ్రహంతో జేసీ గారు ప్రజాసేవా దృక్పథంతో జిల్లా అభివృద్ధికి శ్రమించాలనీ, ప్రజల మనసులు గెలుచుకోవాలనీ" ఆశీర్వదించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ "మహానందీశ్వరుని దీవెనలతో నంద్యాల జిల్లాలో పారదర్శక పరిపాలనకు కట్టుబడి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా పనిచేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ టపాసుల జోలికి వస్తే కఠిన చర్యలే :ఏ ఎస్పీ ఎం.జావళి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11-:నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాలు, విక్రయ దుకాణాల నిర్వాహకులు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా 'ప్రేలుడు పదార్థాల చట్టం' ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.?స్పెషల్ డ్రైవ్:ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ షాపులు ఏర్పాటు చేసుకోవాలని విక్రయదారులను ఏఎస్పీ ఆదేశించారు. దీపావళి నేపథ్యంలో క్రాకర్స్ నిల్వలు, ఫైర్ సేఫ్టీ నిబంధనల అమలుపై పోలీసు అధికారులు ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహిస్తారని తెలిపారు.?నిబంధనలు పాటించాల్సిందే:?జనసంచారం ఉన్న ప్రదేశాలలో, ప్రజల నివాస ప్రాంతాలలో కాకుండా... అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి.?విక్రయదారులు అగ్ని ప్రమాద నివారణ చర్యలలో భాగంగా నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి.?చిన్న పిల్లలను టపాసుల విక్రయ పనుల్లో ఉంచుకోరాదు. ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.?పోలీసు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు ఉంటాయని ఏఎస్పీ హెచ్చరించారు. అక్రమ టపాసుల విక్రయం గురించి ఎవరికైనా తెలిస్తే వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎం.జావళి ఐపీఎస్ గారు విజ్ఞప్తి చేశారు.

# చేపల వినియోగం పెంచేందుకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద యూనిట్లు మంజూరు

## రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వైబ్ ఇన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం






విభారే న్యూస్ కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 11:- చేపల వినియోగం పెంచేందుకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద యూనిట్లు మంజూరు చేయడం జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. శనివారం నన్నూరు టోల్ గేట్ వద్ద ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద వైబ్ ఇన్ రెస్టారెంట్ లో చేపల విలువ ఆధారిత యూనిట్ ను పాణ్యం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి, ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేపల ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా మత్స్యకారులకు ఆదాయ వనరులు పెరుగుతాయని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం చేపల విలువ ఆధారిత యూనిట్ల ద్వారా మత్స్య పరిశ్రమను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్యే చేపలతో ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన వంటకాలను అందించడం ఈ రెస్టారెంట్ ప్రత్యేకతగా ఉందని తెలిపారు...జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ చేపల విలువ ఆధారిత యూనిట్ లో భాగంగా ప్రజల్లో చేపలు, రొయ్యలు, పీతల వినియోగం పై అవగాహన కల్పించే విధంగా జిల్లాలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ఈ యూనిట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ఇందులో 75 శాతం చేపలు, రొయ్యలు, పీతల ఐటమ్ లు ఉంటాయని, మిగిలిన 25 శాతం చికెన్, మటన్ లాంటి వంటకాలు ఉంటాయన్నారు.. యూనిట్ యొక్క ధర 50 లక్షలు అని, ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి 60 శాతం సబ్సిడీ అందచేయడం జరిగిందన్నారు.. మిగిలిన 40 శాతం లబ్ధిదారుని వాటాగా ఉంటుందన్నారు..పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ చేపలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, అందువల్ల ప్రజలు చేపలు బాగా తిని ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి రెస్టారంట్ లు ఏర్పాటు చేయించి ప్రోత్సాహకాలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మత్స్య శాఖ, డిప్యూటీ డైరెక్టర్ డా.రంగనాథ్ బాబు, తదితరులు పాల్గొన్నారు..

# కేజీబీవీ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం..





విభారే న్యూస్ న్యూస్ అక్టోబర్ 11 ఎమ్మిగనూరు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా యెమ్మిగనూరు మండలం లోని కేజీబీవీ పాఠశాల నందు సీడీపీఓ సఫరున్నిసా బేగం ""బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు "అనే నినాదం తొ కేజీబీవీ స్కూల్ యెమ్మిగనూరు నందు బాలికలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో సీడీపీఓ,కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత, నీతి అయోగ్ టీమ్ మెంబెర్ దేవుని బాబు ఈ కార్యక్రమం నందు బాలికలను ఉద్దేశించి నేటి సమాజం లో ప్రతి ఆడపిల్ల ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలంటే మంచి ఉన్నతమైన చదువు ప్రతి బాలికకు అవసరమని. విద్యాతో పాటుగా క్రీడాలోనూ సంస్కృతిక కార్యక్రమల్లో పాల్గొనాలని చెప్పడం జరిగినది. పెరుగుతున్న వయస్సుని బట్టి ప్రతి ఆడపిల్ల రక్తహీనత లేకుండా చూసుకోవాలని. మంచిపోష్టికహారం కలిగిన ఆహారపదార్థాలను తీసుకోవాలని చెప్పడం జరిగినది. వ్యక్తిగత పరిశుభ్రతా మీద అవగాహన కలిగి ఉండాలని. ప్రతి ఆడపిల్ల తన భవిష్యత్తు గురించి ఆలోచించాలని. చెప్పడం జరిగినది. ఆడపిల్లలు 18 సంవత్సరాలు దాటినా తరువాతనే వివాహం చేసుకోవాలని. బాల్య వివాహాల వల్ల జరుగు నష్టాల గురించి వివరించడం జరిగినది. అంతర్జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా బాలికలకు వ్యాస రచన పోటీలు ఆటలా పోటీలు నిర్వహించి పిల్లలకు ప్రతిభ కనబరచిన పిల్లలకు బహుమతుల ప్రదానం చేయడం జరిగినది. పిల్లలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు కేజీబీవీ టీచర్స్ అశలత, నీలిమ,సూపర్ వైజర్స్ భాగ్యలక్ష్మి,నీలమ్మ, వైలాప్రీతి, సురేఖ, మహాదేవి, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు. నీతి అయోగ్ టీమ్ మెంబెర్స్ దేవుని బాబుగారు,జోసెఫ్ కులుమల ఒంటెడుదిన్నె, జగ్గపురం అంగవాడి కేంద్రలను 10,11 తేదీలలో సందర్శించారు.

# బాలికల ఆత్మవిశ్వాసమే శక్తి

**ప్రపంచ బాలికా దినోత్సవం లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం**




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11-ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మహానంది మార్గంలోని ఎయిమ్ ఫర్ సేవ బాలికల చాత్రాలయంలో విశేష కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ఆత్మకూరు నాగభూషణం శెట్టి చారిటీస్ చైర్మన్ ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో 50 మంది బాలికలకు నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుదర్శనం శెట్టి మాట్లాడుతూ ? "కుటుంబంలో బాలికలే మూలస్తంభాలు, సమాజ పురోగతికి వారు కీలకం" అని అన్నారు. చాత్రాలయ బాలికలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ ? "బాలికలను విద్యారంగంలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది" అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ? "బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి అన్ని రంగాలలో అగ్రస్థానాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం. ప్రభుత్వాలు, సామాజిక సేవా సంస్థలు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ వేడుకలో ఆత్మకూరు సుదర్శనం శెట్టి, డాక్టర్ సహదేవుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, ఆత్మకూరు రవికుమార్, జోన్ చైర్మన్ నిజాముద్దీన్, కోశాధికారి అమిదేల జనార్ధన్, నిర్వాహకులు మోక్షేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ట్రస్ట్‌బోర్డులో అనూహ్య మార్పు

**డాక్టర్ సింధుశ్రీ స్థానంలో శ్రీదేవి**

**నంద్యాల బలిజ సంఘం తీవ్ర ఆవేదన: స్థానికులకు అన్యాయం**




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11--?: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి నియామక జాబితాలో ప్రభుత్వం సంచలన మార్పు చేసింది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కోటాలో ధర్మకర్తగా తొలుత ఎంపికైన డాక్టర్ సింధుశ్రీని జాబితా నుంచి తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ సింధుశ్రీ స్థానంలో శ్రీదేవిని నియమిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం నంద్యాల జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.?రాజకీయ కారణాలతోనే తొలగింపు??తొలుత ఎంపికైన డాక్టర్ సింధుశ్రీ... మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి, ఫరూఖ్‌లను కలిసి ధన్యవాదాలు తెలిపారు. అయితే, ఆమెకు టీడీపీలో సభ్యత్వం లేదని, ఎన్నికల్లో పార్టీ తరఫున ప్రచారం చేయలేదంటూ టీడీపీ నేతల్లో కొందరు ఆరోపణలు చేశారు. ఈ విషయమై టీడీపీ కేంద్ర కార్యాలయం, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. టీడీపీ నేతల ఫిర్యాదుల నేపథ్యంలోనే ప్రభుత్వం డాక్టర్ సింధుశ్రీని జాబితా నుంచి తొలగించినట్లు తెలుస్తోంది. నియమితులైన శ్రీదేవి భర్త శ్రీరాములు, మంత్రి ఫరూఖ్ వర్గీయుడిగా కొనసాగుతున్నారు.?నంద్యాల జిల్లా బలిజ సంఘీయుల ఆవేదన?ధర్మకర్తల మండలి నియామకంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలపై నంద్యాల జిల్లాకు చెందిన బలిజ సంఘీయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం పుణ్యక్షేత్రం జిల్లా పరిధిలో ఉన్నప్పటికీ, ధర్మకర్తల మండలిలో స్థానిక బలిజ సామాజిక వర్గానికి చెందిన వారికి కనీసం ఒక్క స్థానం కూడా కేటాయించకపోవడం అన్యాయమని సంఘ నాయకులు మండిపడుతున్నారు. ?"శ్రీశైలం దేవస్థానం జిల్లా కేంద్రానికి అతి చేరువలో ఉంది. ఆలయ అభివృద్ధిలో స్థానిక సమాజ భాగస్వామ్యం ఎంతో అవసరం. కానీ, మమ్మల్ని పూర్తిగా విస్మరించారు. తక్షణమే ప్రభుత్వం ఈ నియామకాలపై పునరాలోచించి, నంద్యాల జిల్లా బలిజ సంఘీయులకు ధర్మకర్తల మండలిలో సముచిత స్థానం కల్పించాలి,'' అని బలిజ సంఘం నేతలు గట్టిగా డిమాండ్ చేశారు. స్థానికంగా ఈ అంశంపై నిరసన స్వరం బలంగా వినిపిస్తోంది

# బైలుప్పల షఫీయుల్లా కు గౌరవ డాక్టరేట్ పురస్కారం.

విభారే న్యూస్ అక్టోబర్ 11 ఎమ్మిగనూరు..గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారి సామాజిక సంఘసేవకుల గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధాన కార్యక్రమం జాతీయస్థాయిలో వివిధ రంగాలలో సామాజిక సేవారంగంలో, జాతీయ స్థాయి గుర్తింపు పొందిన, అనేకమంది నిష్ణాతులైన సేవకులకు, గౌరవ డాక్టరేట్ పురస్కారం నందు 35 సంవత్సరాల సుదీర్ఘ సామాజిక సేవలో అనేక సాంఘిక, సంక్షేమ, సంస్కృతిక, ప్రజాహిత, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, కార్యక్రమాలు నిర్వహించిన సంఘ సేవకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, కర్నూలు జిల్లా వాస్తవ్యులు, సామాజిక సంఘ సేవకులు, బైలుపల షఫీయుల్లా కి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వ్యవస్థాపక అధ్యక్షులు జ్ఞాన్వెల్, పుదుచ్చేరి ఐఏఎస్ ఆఫీసర్, పుదుచ్చేరి వైస్ ఛాన్సర్, వెంకటేశన్, ప్రిన్సిపల్ సెక్రెటరీ సంపత్ కుమార్, పుదుచ్చేరి సిటీ కమిషనర్ రాజారాం, ముఖ్య అతిథులుగా పాల్గొనీ, ఈరోజు పుదుచ్చేరి నగరం నందలీ, కంబన్ ఆడిటోరియం నందు ఈరోజు ఉదయం వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన, సామాజిక, ప్రజా సేవకుల, సమావేశంలో గౌరవ డాక్టరేట్ పురస్కారం అందజేశారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190